www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 7, మే 2025 పేజీలు: 04



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన యశస్వినీరెడ్డి


(నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరిగంటి సైదులు)-మే 6:

**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పాలకుర్తి** శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం పాలకుర్తి మండలంలోని వావిలాల గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించి, వారి నుంచి నేరుగా సమాచారం తెలుసుకున్నారు. సమయంలో అక్కడ ఉన్న రైతులు ఎమ్మెల్యేతో తమ సమస్యలను చెప్పుకున్నారు. ముఖ్యంగా, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అవుతున్నదని, మిల్లులకు ధాన్యం తరలించడానికి అవసరమైన లారీలు అందుబాటులో లేవని వారు చెప్పారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా తో ఫోన్ ద్వారా మాట్లాడి పరిస్థితిని వివరించారు. వెంటనే తగిన చర్యలు తీసుకుని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని

మిగతా 2లో..







# వే బ్రిడ్జి తూకాల్లో వ్యత్యాసం

- తూకంలో తేడాలు.. నష్టాల్లో రైతులు
- పట్టించుకోని అధికారులు

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 6:

ఖిల్లా గణపురం మండల కేంద్రంలోని 3 వేరువేరు వే బ్రిడ్జి బరువుల్లో వ్యత్యాసం రావడంతో రైతులు నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని సల్కెలా పూర్ గ్రామానికి చెందిన రైతు ఉషన్న టీఎస్ 31 టి 6515 ట్రాక్టర్ లో వరి ధాన్యం బస్తాలు వేసుకొని మంగళవారం మండల కేంద్రంలోని మిల్లుల వద్ద వే బ్రిడ్జిల్లో తూకం వేయించగా వేరువేరుగా రావడంతో ఆందోళన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని మిల్లులో ట్రాక్టర్ ను తూకం చేయగా దివ్య నవ్య రైస్ మిల్ కాంటా లో 9910 కిలోలు ఉండగా, శ్రీనివాస రైస్ మిల్ కాంటాలో 9730 కిలోలు ఉండగా, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్ కాంటాలో 9640 కిలోలు బరువు ఉన్నట్లుగా వేరువేరుగా

మిగతా 2లో..



# నిత్యావసర సరుకులు అందజేత





2వ పేజీలో..









# కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

అధికారులను ఆదేశించారు. రైతుల కష్టం వృథా కాకూడదు. ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. లాజిస్టిక్స్ సమస్యల వల్ల రైతులు ఇబ్బంది పడకూడదు. వర్షాల పరిస్థితి దృష్టిలో ఉంచుకుని రైతులు అప్రమత్తంగా ఉండాలి. ధాన్యాన్ని తడి కాకుండా కాపాడుకోవడం అవసరం. కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు మెరుగ్గా ఉండేలా అధికారులను కోరారు. తడిసిన ప్రతీ ధాన్యం గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని అన్నధాతలకు భరోసా ఇచ్చారు.




# వే బ్రిడ్జి తూకాల్లో వ్యత్యాసం

(మొదటిపేజీ తరువాయి..)

చూపడంతో రైతులు మిల్లులకు తెచ్చే దాన్యం బరువులు తేడాలు వస్తున్నాయని గుర్తించారు. వేరువేరు ధర్మకాంటాల్లో వేరువేరు కాంటా బిల్లులు ఇస్తున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాం పల్లి గ్రామానికి చెందిన రైతు విష్ణు ధాన్యమును శ్రీనివాస రైస్ మిల్ వద్ద 39370 కిలోల బరువు ఉండగా, శ్రీలక్ష్మి వెంకటేశ్వర రైస్ మిల్ వద్ద 39105 కిలోల బరువు తూకం వచ్చినట్లు తెలిపారు. ఒక్కో ధర్మ కంటాలో ఒక్కో బరువు తూకం రావడం పట్ల రైతు నష్టపోయానని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైస్ మిల్లర్లు మాత్రం తమ వే బ్రిడ్జి తూకమే కరెక్ట్ అని వాదించడం విశేషం. తూకాలలో వ్యత్యాసాలు వస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. లక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్లు వద్ద బరువు తక్కువగా వస్తుందని రైతులు ప్రశ్నించగా తమ తూకం సరైనదని సమాధానం దాటవేశారు. వే బ్రిడ్జిల్లో క్వింటాలలో తేడాలు రావడం పట్ల తూనికల కొలతల శాఖ వారు నిద్రవస్థలో ఉన్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో ట్రాక్టర్ ధాన్యమును మిల్లులకు విక్రయించడం వల్ల క్వింటాల్ నుండి మూడు క్వింటాళ్ల ధాన్యం డబ్బులు నష్టపోతున్నామని రైతులు వాపోయారు. అధికారులు స్పందించి తూకాలలో తేడాలను గుర్తించాలని కోరుతున్నారు.








# నిత్యావసర సరుకులు అందజేత

పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-మే 6:

గాలివానకు ఇంటిపైకప్పు కూలిన బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. సోమవారం మండల కేంద్రంలో గాలివాన బీభత్సం కారణంగా ఓ ఇంటిలో కిరాయికి నివాసముంటున్న రాపర్తి లక్ష్మీ, రామచంద్రయ్య తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. గత కొన్ని రోజులుగా కిరాయికి ఓ చిన్న ఇంటిలో నివసిస్తున్న ఉంటున్న ఈ కుటుంబానికి,రాత్రి వచ్చిన బలమైన గాలికి ఇంటి పై భాగంలో ఉన్న రేకులు పూర్తిగా ఎగిరిపోయాయి.విషయం తెలుసుకున్న పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి బాధిత కుటుంబాన్ని వెంటనే పరామర్శించారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వారి నివాసానికి స్వయంగా వెళ్లి,రాపర్తి లక్ష్మీ,ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి పరిస్థితిని పూర్తిగా తెలుసుకున్నారు.తక్షణ సహాయం కింద ఎమ్మెల్యే స్వయంగా నిత్యావసర సరుకులు కొనివచ్చి బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఆమె కుటుంబాన్ని ఓదార్చుతూ, ప్రభుత్వం వారి సంక్షేమానికి అంగీకరంగా ఉన్నదని ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాపర్తి లక్ష్మీ గారికి ఇప్పటివరకు ఇంటి స్థలం లేకపోవడం వల్ల డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరవలేదని,అయితే తదుపరి విడతలో ప్రభుత్వం ద్వారా ఆమెకు ఇంటి స్థలం మంజూరు చేయించి,డబుల్ బెడ్రూం ఇల్లు కట్టించి ఇస్తానని హామీ ఇస్తున్నానని,ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలెవరూ ఒంటరిగా ఉండకుండా చూడటమే మా బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి,ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్,పట్టణ అధ్యక్షుడు నాగన్న,మాజీ సర్పంచ్ యకంత రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# గాలి బీభత్స బాధిత కుటుంబాలకు నిత్య అవసర సరుకులు అందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





పాలకుర్తి నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 07

సోమవారం మండల కేంద్రంలో గాలివాన బీభత్సం కారణంగా ఓ ఇంటిలో కిరాయికి నివాసముంటున్న రాపర్తి లక్ష్మీ , రామచంద్రయ్య తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. గత కొన్ని రోజులుగా కిరాయికి ఓ చిన్న ఇంటిలో నివసిస్తున్న ఉంటున్న ఈ కుటుంబానికి,రాత్రి వచ్చిన బలమైన గాలికి ఇంటి పై భాగంలో ఉన్న రేకులు పూర్తిగా ఎగిరిపోయాయి.విషయం తెలుసుకున్న పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి బాధిత కుటుంబాన్ని వెంటనే పరామర్శించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వారి నివాసానికి స్వయంగా వెళ్లి,రాపర్తి లక్ష్మీ,ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి పరిస్థితిని పూర్తిగా తెలుసుకున్నారు.తక్షణ సహాయం కింద ఎమ్మెల్యే స్వయంగా నిత్యావసర సరుకులు కొనివచ్చి బాధిత కుటుంబానికి అందజేశారు.

ఈ సందర్భంగా ఆమె కుటుంబాన్ని ఓదార్చుతూ, ప్రభుత్వం వారి సంక్షేమానికి అంగీకరంగా ఉన్నదని ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాపర్తి లక్ష్మీ గారికి ఇప్పటివరకు ఇంటి స్థలం లేకపోవడం వల్ల డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరవలేదని,అయితే తదుపరి విడతలో ప్రభుత్వం ద్వారా ఆమెకు ఇంటి స్థలం మంజూరు చేయించి,డబుల్ బెడ్రూం ఇల్లు కట్టించి ఇస్తానని హామీ ఇస్తున్నానని,ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలెవరూ ఒంటరిగా ఉండకుండా చూడటమే మా బాధ్యతని అన్నారు.దఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి,ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్,పట్టణ అధ్యక్షుడు నాగన్న,మాజీ సర్పంచ్ యకంత రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి లాంటి బాధ్యత ఆశా కార్యకర్తలది

## –డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సుధీర్ రెడ్డి



తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 07:

తల్లి లాంటి బాధ్యత ఆశా కార్యకర్తలదని డిప్యూటీ డీఎంహెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి తెలిపారు. మంగళవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు, మండల వైద్యాధికారి డాక్టర్ జ్వలితతో కలిసి డిప్యూటీ డిఎంహెచ్వో మాట్లాడారు. ప్రతి మహిళా ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా ఆశా కార్యకర్తలు చొరవ తీసుకోవాలన్నారు. గర్భిణులు , బాలింతలు, శిశువులకు గడువులోగా వైద్యం అందేలా చూడాలన్నారు. మధుమేహం, రక్తపోటు తదితర దీర్ఘకాలిక ఓ వ్యాధిగ్రస్తులకు నెలవారి మాత్రలు విధిగా అందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వచ్చే అసంక్రమిత వ్యాధులైన మధుమేహం, రక్తపోటు వంటి వాటిని ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్యం అందించేందుకు ఆశా కార్యకర్తలు చొరవ చూపాలన్నారు. గ్రామాల్లో వడదెబ్బ బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమల నివారణకు ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేసేలా పంచాయతీలు, మున్సిపాలిటీ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు

# శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఏప్రిల్ 06

శ్రీ ఉమా మహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొండనాగులలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తునట్లు ప్రిన్సిపల్ పరంగి రవి ఒక ప్రకటనలో తెలిపారు. దోస్త్ అన్లైన్ ద్వారా అడ్మిషన్లు జరుగుతాయని వారన్నారు. ఈ నేపథ్యంలో డిగ్రీ కళాశాలలో 360 సీట్లు ఉన్నాయన్నారు. బీఏలో 180, బీకాంలో 60, బీఎస్సీ లైఫ్ సైన్స్లో 60, బీఎస్సీ ఫిజికల్ సైన్స్లో 60 సీట్లకు ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు అన్లైలో దరఖాస్తు చేసుకొనేటపుడు మొదటి ప్రాధాన్యత మా కళాశాలకు ఇవ్వాలని తెలియజేశారు అంతే కాకుండా నాగర్ కర్నూల్ జిల్లాలో ఎన్ సి సి కలిగిన ఏకైక కళాశాల అని తెలియజేశారు.





# ధాన్యం కొనుగోలు చేయాలని నిరసన

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 07:

మండల కేంద్రంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో పదిరోజులైన ధాన్యం కొనుగోలులో అలసత్వం వహిస్తున్నారని పేర్కొంటూ మంగళవారం నిరసన తెలిపారు. ముందుగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లారు. తహసీల్దార్ మహేందర్కు సమస్యను తెలిపేందుకు వెళ్లగా ఆయన అందుబాటులో లేకపోవడంతో సీనియర్ అసిస్టెంట్ ఫోన్ ద్వారా సమస్యను వివరించారు. అనంతరం పలువురు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి వెళ్లి రెండు ధాన్యం బస్తాలకు నిప్పుపెట్టి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. గన్నీ సంచులు లేక పోవడంతో ధాన్యం కాంటాలు ఆలస్యం అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. లారీలు రాకపోవడంతో కాంటపెట్టిన బస్తాలు రాత్రి వచ్చిన వర్షానికి తడిశాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణతో పిల్లల్లో ప్రత్యేక ప్రావీణ్యం

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 07:




శిక్షణతో పిల్లల్లో ప్రత్యేక ప్రావీణ్యం లభిస్తోందని ఎంఈఓ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని అవుతాపురం, చిట్యాల ఉన్నత పాఠశాలల్లో వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణా ప్రాంతాల్లోని అభివృద్ధి విద్యార్థి దశ నుంచే ప్రారంభం కావాలన్నారు. మూడు కేంద్రాల్లో 150 మంది విద్యార్థులకు ఇండోర్ గేమ్స్, డాన్సు, ఆర్ట్ క్రాఫ్ట్, యోగా, వాలీబాల్ వంటి తదితర క్రీడల్లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తద్వారా చిన్నారుల్లో మానశిక, శారీరక దృఢత్వం పెపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.